**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**09 డిసెంబర్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : జగనన్న ఇళ్ళ నిర్మాణానికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ...**

**అయ్యా!**

రాష్ట్రంలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలలో జగనన్న కాలనీలు నిర్మించి ఇవ్వాలని తలపెట్టారు. గ్రామంలో సెంటున్నర, పట్టణాల్లో సెంటు చొప్పున కేటాయించారు. ఈ స్థలంలో ఇంటి నిర్మాణానికి 1.5 లక్షలు దశలవారీ ఇస్తామని లబ్ధిదారులకు అధికారులు చెప్పారు. మరో 30 వేలు ఉపాధి హామీ పథకం పనులతో ముడిపెట్టారు. మొదటి విడతగా బేస్‌మెంటు పూర్తిచేయాలని లేనియెడల స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. స్థలం పోతుందనే భయంతో అప్పోసొప్పో చేసి నూటికి 80 మంది బేస్‌మెంట్లు లేపారు. కానీ జూలై నుండి ఇప్పటి వరకు 20% మందికి కూడా బిల్లులు రాలేదు. 80% నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. 10% లోపువారు మాత్రమే అప్పులు చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇది పేదలపై పెద్ద భారాన్ని మోపుతున్నది. సొంత ఇంటి కలతో ఒక్కొక్కరు కనీసం 5.5 లక్షలైన ఖర్చు పెట్టాలి. ప్రభుత్వం ఇచ్చేది పోనూ అధికశాతం లబ్ధిదారులే భరించాలి. ఇసుక, సిమెంటు, ఐరన్ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణమే భారంగా మారుతుంది. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం లేఅవుట్ నెంబర్ 6లో ఇళ్ళ నిర్మాణాలను నేను స్వయంగా పరిశీలించాను. లబ్ధిదారులతో మాట్లాడాను. విజయనగరం జిల్లా వేపాడ మండలంలో బొద్దాం గ్రామాన్ని సందర్శించాను. ప్రకాశం జిల్లాలోనూ కొన్ని గ్రామాల్లో కాలనీలు చూశాను. అన్నిచోట్లా ఇదే సమస్య ఎదురవుతున్నది.

కావున ప్రభుత్వం ఈ పథకాన్ని పునరాలోచించి ఇంటి నిర్మాణానికయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈలోగా దశలవారీ పనులు పూర్తిచేసుకుంటున్న వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలని కోరుతున్నాను. లేనియెడల పేదలు అన్యాయమైపోతారు. ఇంటి నిర్మాణానికయ్యే ఇసుక, సిమెంటు, ఐరన్‌లను సబ్సిడీ రేట్లకు ఇవ్వాలని, ఉపాధిహామీ పథకాన్ని అంతా దీనికి ముడిపెట్టి నిధులిచ్చినట్లుగా లెక్కించ తగదని కోరుతున్నాను.

ఇట్లు
భవదీయుడు

**(వి.శ్రీనివాసరావు)**
**సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు**